# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- ఇక్కడ ఉంటుంది.. అక్కడ ఉంటుంది! పిలిస్తే పలుకుతుంది.. మనలాగే మాట్లాడుతుంది?

  **- టెలిఫోన్**

- ఓహోహో హోలయ్యా.. ఒళ్లంతా గరు కయ్యా.. కరకర కోస్తే కడుపంతా తీపయ్యా?

  **- పనసపండు.**

- చిత్రమైన చీరకట్టి షికారుకెళ్లింది చిన్నది. పూసిన వారింటికే కానీ, కాసిన వారింటికి పోదు?

  **- సీతాకోకచిలుక**

## పెద్దల మాట



విద్య నేర్చుకుని 'గురువు'ను మర్చిపోకు.. ధనం వచ్చాక 'స్నేహం' మర్చిపోకు.. భార్య వచ్చాక 'కన్నవారిని' మర్చిపోకు.. గౌరవం వచ్చాక 'గతం' మర్చిపోకు.. అవసరం తీరాక 'సాయపడిన' వారిని మర్చిపోకు!

**- గౌతమ బుద్ధుడు**

## టంగ్ ట్విస్టర్స్

Twelve twins
twirled twelve
twigs





## తేడాలు కనిపెట్టండి

**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 8 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## కనుక్కోండి



**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

**గోపాలోళ్ల** ఊర్ల దొంగల భయం ఎక్కువుంటది. ఒకపారి ఒక దొంగ ఇంటికప్పు దీస్కొని.. ఈల్ల ఇంట్ల దూరిండు. అంతట్లకే ఇంకో బందిపోట్ల మంద గూడ.. గోపాల్ ఇంట్ల జొచ్చింది. గీ ముచ్చట ఎర్కయిన గోపాల్.. ఎన్క ఉన్న తొవ్వలకెల్లి నక్కినక్కి పక్క సందులకు వోయిండు. మొదటి దొంగోడు బందిపోట్లను జూశి భయపడి.. బియ్యం కాగుల జొర్రిండు. అంతట్లకే బందిపోట్లచ్చి గోపాల్ పెండ్లాంను దొర్కవట్టి సందుగ తాళాలు ఇయ్యిమంట అడిగిండ్రు. ఆమె అసల్కే ఇకమతులోని పెండ్లామాయె.. మొదలచ్చిన దొంగోన్ని సూశిందామె! ''అన్నా! తాళాలు నా దగ్గర యాడుంటయి. ఇంటి యజమాని కాగుల జొక్కున్నడు. ఆయిన్నడుగుండ్రి!'' అంట జెప్పి, ఎన్క తొవ్వలకెల్లి పారిపేయింది.కాగులున్నోన్ని ఇయ్యరమయ్యర గొట్టుకుంట.. తాళాలు, పైసలు యాడున్నయంట అరిగోస వెట్టింద్రు బందిపోట్లు. ''నీను ఇంటాయినెను కాను! దొంగను!'' అంట ఆడు ఎంత జెప్పినా.. ఆళ్లు నమ్మలేదు. ఇంకొన్ని దెబ్బలు గొడితే.. ఆడు పిడాత పాణాలు ఇడుత్తుండె. అంతట్లకే, మొదలు వేయిన గోపాల్.. సిపాయిలను, ఊరోళ్లను తొల్కచ్చిండు. అందరు గల్శి బందిపోట్లను వట్టుకున్నరు. గోపాల్ పెండ్లాం తెలివికి ఊరోళ్లంత సంబురవడ్డరు.

# గోపాల్ పెండ్లాం

...✍ పత్తిపాక మోహన్




## మీకు తెలుసా?



తెలుగు, హిందీ, ఇంగ్లిష్ అనే కాదు.. ప్రపంచంలో లిపి ఉన్న అన్ని భాషల్లోనూ ప్రశ్నార్థకాలు (?)లను వాక్యం చివరనే రాస్తారు. కానీ, స్పానిష్ భాష ఇందుకు కాస్త భిన్నం. ఇక్కడ వాక్యం మొదట్లోనూ ప్రశ్నార్థకాన్ని రాస్తారు. కాకుంటే.. ఈ ముందు వచ్చే ప్రశ్నార్థకం తలకిందులుగా ఉంటుంది. '¿మీకు తెలుసా?' అన్నట్లు!

## పద్యం - జ్ఞానం

**మానఘనుడాత్మ ధృతిసెడి**
**హీనుండగువాని నాశ్రయించుట యెల్లన్**
**మానెడు జలముల లోపల**
**నేనుగు మెయి దాచినట్లు లెరుగుము సుమతీ!**

**భావం :** మంచి మనసు ఉన్నవారు కూడా ఒక్కోసారి పరిస్థితుల ప్రభావం వల్ల ఒక నీచుణ్ని ఆశ్రయించాల్సి వస్తుంది. అలా ఆశ్రయించడం అంటే, పెద్దశరీరం కలిగిన ఏనుగు.. రెండు సేర్ల నీటిలో తన శరీరాన్ని దాచాలని ప్రయత్నించడంలాంటిదే!